ప్రజాశక్తి

శనివారం 12 ఏప్రిల్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

పి-4 ముందుకు సాగేనా.?


- టూరిజం తప్ప ఏ రంగంలోనూ కనిపించని సానుకూలత
- విజన్-2047 ప్రాజెక్టులోనూ ప్రైవేటు పెట్టుబడులకే ప్రాధాన్యత

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున ప్రారంభించిన పి-4 ప్రాజెక్టుకు జిల్లాలో ఏ మేరకు స్పందన వస్తుందన్నది ఇప్పుడు చర్చగా మారింది. ఈ ప్రాజెక్టు కింద చేపట్టే కార్యక్రమాల ప్రణాళిక ఏమిటన్నదీ స్పష్టత లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విజన్-2047 నాటికి జరిగే అభివృద్ధి పేరుతో నివేదికలు రూపొందించారు. కలెక్టర్లు ఆగమేఘాలపై నివేదికలు తయారుచేశారు. అప్పటికి సాధించే అభివృద్ధి ఏమిటన్నది గణాంకాల్లో పేర్కొన్నారు. ఐదేళ్ల అభివృద్ధి నివేదికలూ రూపొందించారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ▶ 2లో



కొత్తపట్నం బీచ్ (ఫైల్)



నివాళులర్పిస్తున్న మంత్రులు

బడుగుల అభ్యున్నతికి పూలే కృషి

రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

8లో



శాంతి ర్యాలీలో పాల్గొన్న ముస్లిములు

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని

ముస్లిముల శాంతి ర్యాలీ

8లో

‘పి-4’ ముందుకు సాగేనా.?

(మొదటిపేజీ తరువాయి)

పీ-4 ప్రాజెక్టును తెరపైకి తెచ్చింది. దీని కింద ఏపి రంగాల్లో అభివృద్ధి చేపట్టవచ్చునే దానిపై సర్వేలు చేపట్టారు. అవకాశాలను అధికారులు పరిశీలన చేసి నివేదికలు రూపొందించారు. సిఎం చంద్రబాబు పేదలను అభివృద్ధి చేసేందుకు సంపన్నులు ముందుకు రావాలని కోరారు. ఈ ప్రాజెక్టు ఉద్దేశంలో అంతా ప్రవేటు వ్యవహారమే నడుస్తోంది. ప్రభుత్వ పాత్ర ఎక్కడా కనిపించడం లేదు. ప్రైవేటు సంస్థలు పెట్టుబడుల పెట్టడానికి ముందుకు వస్తే వారికి అవసరమైన భూములు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గడిచిన 10 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ఎన్నికల మేనిఫెస్టో వెనక్కిపోయింది. ఓట్లు రాల్చిన పథకాలు పక్కకుపోయాయి. కొత్తకొత్త వ్యూహాలు ముందుకు తెచ్చారు. పి-4 పేరుతో చేపట్టే అభివృద్ధి అంతా ప్రైవేటు వ్యవహారమే. జిల్లాలో ఈ ప్రాజెక్టు కింద టూరిజం తప్ప ఏ రంగమూ కనిపించలేదు. ఈ రంగంలో చేపట్టే అంశాలను అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో 19 బీచ్‌లను గుర్తించారు. ఇక్కడ టూరిజం అభివృద్ధి చేయడానికి అవకాశాలున్నట్లు గుర్తించారు. కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు ప్లాన్ కింద వీటిని చేర్చారు. బీచ్‌లను అభివృద్ధి చేసి పర్యాటకుల సంఖ్యను పెంచాలని నిర్ణయించారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, కాటేజెస్ వంటివి ఏర్పాటు చేయాలని భావించారు. ఇందుకోసం పి-4 ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. ప్రైవేటు సంస్థలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైతే బీచ్‌ల సమీపంలో ఉన్న విలువైన భూములు లీజులకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని తీరప్రాంతంలో భూములన్నీ సంపన్నుల చేతిలోకి చేరాయి. ఎకరం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు చేరింది. వ్యాపారులు, డాక్టర్లు, బడా సంపన్నులు తీరంలో ఫామ్‌హౌస్‌లు కడుతున్నారు. రిసార్ట్స్ పెరిగాయి. ప్రభుత్వమే వీటిని ప్రోత్సహిస్తున్నందున ఇంకా పెరుగుతాయి. ఇంకా గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద రిసార్ట్స్, భైరవకోన వద్ద కాటేజెస్, పాకల బీచ్ వద్ద పి-3 పద్ధతిలో కాటేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కీలకమైన రంగాల్లో పెట్టుబడులు రావనే ఉద్దేశంతో కేవలం టూరిజంపైనే దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టు అమలు జరిగితే బీచ్‌ల వెంట మత్స్యకారులు ఉంటే అవకాశం ఉందా? లేదా.? అనేదీ ప్రశ్నార్థకంగానే మారింది. వారిని కూడా తీరం నుంచి తరిమేస్తారా? అనే ఆందోళన కూడా ఉంది. ఇప్పటికే పోర్టులు, రిసార్టులు, కాటేజీలు ఉన్నచోట్ల మత్స్యకారులు అడ్రస్ లేకుండా పోయారు. అయితే జిల్లాలో ఇప్పటికే తీరం వెంట టూరిజంతో పాటు సంపన్నులు భూములు కొనుగోలు చేసి పెట్టుకున్నారు. పి-4 ప్రాజెక్టుతో టూరిజం ఏ మేరకు పరుగులు తీస్తుందో చూడాలి. దాని ప్రభావం స్థానిక మత్స్యకారులు, ఉప్పుసాగు దారులపై ఎలా ఉంటుందో చూడాలి.

సంతకాలు లేకుండా నగదు జమ

సామాజిక తనిఖీలో వెలుగు చూసిన వైనం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్కువ శాతం పండ్లమొక్కల స్థానంలో నీడనిచ్చే మొక్కలు కొద్దిమేర మాత్రమే ఉన్నాయని ఎస్ ఆర్ పి రామచంద్రరావు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులకు సంబంధించిన మార్చి 1వ తేదీ 2023 నుంచి ఏప్రిల్ 2024 వరకు జరిగిన పనులకు సంబంధించి ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక డ్వామా పిడి జోసఫ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం గ్రామాల వారిగా నిర్వహించిన తనిఖీల్లో భాగంగా వచ్చిన అంశాలను గ్రామాలవారిగా చదివి వినిపించారు. అందులో భాగంగా ఎక్కువ శాతం పండ్లమొక్కలు వేసినట్లు బిల్లులు చేశారని, అవి ఎక్కడా లేవని, ఉన్నకొద్దిపాటి మొక్కలు కూడ నీడ నిచ్చే మొక్కలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజలెన్స్ అధికారి వండర్‌మ్యాన్, ఎంపిడిఓ వై మహలక్ష్మి, ఏపిఓ రవిబాబు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఇసిలు కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ గ్రామాల క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 86/2023

కెనరా బ్యాంక్ కొమ్మాలపాడు రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ .... వాది

మరియు

మలిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ....ప్రతివాది

దావా సమను

To

మలిరెడ్డి రాజశేఖర్ రెడ్డి
తండ్రి కొండారెడ్డి తాళ్లూరు గ్రామం
మరియు మండలం ప్రకాశం జిల్లా.

వాది బ్యాంకు వారు నీవు చెల్లించవలసిన ఋణమును రాబట్టుకొను నిమిత్తం పై నంబరు దావా దాఖలు చేయగా నీ నోటీసు నిమిత్తమై తేది 16-04-2025 కి వాయిదా వేయబడినది. కావున నీవు పై తేదిన ఉదయం 10:30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట హాజరై నీ అభ్యంతరములు ఉన్నచో తెలుపుకొనగలవు. లేనిచో దావానీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

అద్దంకి **ఇట్లు**
తేది: 11-04-2025 వెలగపూడి సుబ్రహ్మణ్యం
వాది తరపు అద్వకేట్,
అద్దంకి

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 63/2016

ఇండ్ల లక్ష్మీ శశికళ .... వాది

మరియు

భవనం వెంకారెడ్డి వగైరాలు ....ప్రతివాది

దావా సమను

To

D7) చిలిపి రాజ్యలక్ష్మి భర్త అంజిరెడ్డి చంద్రపాడు గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా

వాది దావా షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను బాగా పంపిణీ చేసి తనకు రావలసిన వాటా తనకు పంచి ఇవ్వమని కోరుచూ పై నంబరు దావా దాఖలు చేయగా, మీకు పలుమార్లు నోటీసు పంపినను నిరాకరించినందున ఈపత్రికప్రకటన ద్వారా తెలియ జేయడమేమనగా, పైదావా మీనోటీసు నిమిత్తంతేది :30-04-2025కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10:30 ని!! లకు పైకోర్టు ఎదుట హాజరై మీఅభ్యంతరములు తెలుపుకొన గలరు. లేనిచో దావా మీపరోక్షమందు తీర్మానం కాగలదు.

అద్దంకి **ఇట్లు**
తేది: 11-04-2025 వెలగపూడి సుబ్రహ్మణ్యం
వాది తరపు అద్వకేట్,
అద్దంకి

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA.No.207/2025
OS.No.141/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రాజంపల్లి.
రి.బై. బ్రాంచి మేనేజర్ .... పిటిషనర్/వాది

Vs

తానికొండ నవీన్ @ నవీన్ చౌదరి మరియు ఒకరు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు.

D1) తానికొండ నవీన్ @ నవీన్ చౌదరి
తండ్రి వెంకటేశ్వర్లు, రాజంపల్లి గ్రామం,
దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో మీకు కోర్టు ద్వారా పలుమార్లు నోటీసులను పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 17-04-2025 న వాయిదా ఉన్నది. ఆరోజు మీరు ఉదయం 10.30 గం.లకు మీరు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున దావాను తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 17-04-2025
పి. ప్రేమ్ కుమార్, B.A,BL
అద్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9908072700

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్. నెంబర్ :50/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్,పొదిలి ... వాది

వర్సెస్

1.ముక్కెర జోసెఫ్ దొరఫి వగైరా ... ప్రతివాది

To,

D1) ముక్కెర జోసఫ్ దొరఫి, భర్త ఎలిఫియల్,
తండ్రి ముక్కెర నాగభూషణరావు,
R/o.Opp. మహాలక్ష్మి కళ్యాణ మండపం,
సాయి కృష్ణనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
D3) ముక్కెర జాన్సన్‌పాల్,
తండ్రి ముక్కెర నాగభూషణరావు,
R/o. MM Road, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

వాది లోను బాకీ వసూలు నిమిత్తం మీపై దావా చేసి మీలో ఒకటవ ప్రతి వాది కి మరియు మూడో ప్రతివాదికి శ్రీకోర్టువారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరి ఉండలేదు. మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పై నెంబర్ దావాను తే:15-04-2025 ది కి వాయిదా వేసి ఉన్నారు. పై దావాలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మీరు పైన తెలిపిన తేదీన ఉదయం గం.10:30 ని.లకు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేదీ : 12-4-2025.
వాయిదా తేదీ:-15-04-2025. **ఇట్లు**
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బిఎల్,
వాది తరుపు అద్వకేట్,
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ : 9440202059

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్. నెంబర్ :261/2021

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్,పొదిలి ... వాది

వర్సెస్

1. మద్దూరి చెన్నయ్య (డైడ్)
2. బాపది చెన్నయ్య (డైడ్) ... ప్రతివాదులు

To,

కొండారెడ్డి సుబ్బలక్ష్మి భర్త సుబ్బారెడ్డి,
తండ్రి లేట్ బాపతి చెన్నయ్య, నీలకంఠంవారివీధి,
కనిగిరి గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

వాది లోను బాకీ వసూలు నిమిత్తం 2. మద్దూరి చెన్నయ్య తండ్రి కాశయ్య, 2. బాపతి చెన్నయ్య తండ్రి చెన్నయ్య గార్ల పై దావా దాఖలు చేయగా పైదావా పెండింగ్‌లో ఉండగా 2వ ప్రతివాది అయిన బాపతి చెన్నయ్య చనిపోయి నందున ఆయన వారసులైన మీ వగైరాలను దావాలో చేర్చమని వాది పై కోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరి ఉండలేదు. మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పై నెంబర్ దావాను తే:15-04-2025దికి వాయిదా వేసి ఉన్నారు. పై దావాలో మీకు ఏమైనా అభ్యంతర ములు ఉన్న యెడల మీరు పైనతెలిపిన తేదీన ఉదయం గం.10:30ని.లకు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేనియెడల శ్రీకోర్టువారు పైదావాను మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేదీ : 12-4-2025.
వాయిదా తేదీ:-15-04-2025. **ఇట్లు**
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బిఎల్,
వాది తరుపు అద్వకేట్,
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ : 9440202059

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S.No: 326/2024

కెనర బ్యాంక్, కమ్మపాలెం బ్రాంచి,
రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు ఒంగోలు.....వాది

వర్సెస్

బండారు సాయి కృష్ణ ...ప్రతివాది

To

ప్రతివాది

బండారు సాయి కృష్ణ, తండ్రి పార్ధ సారధి
డోర్ నెంబర్.50-1-55-2/D.II,టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గరలో, ఆనందరావు రోడ్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పైనెంబరు మీ పై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది : 05-05-2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల మీ పరోక్షమందువిచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది
జిల్లా కోర్టు ఆవరణ, ఒంగోలు,
సెల్ నెంబర్ 9397865123

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S.No: 1364/2022

యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, రిమ్స్ బ్రాంచి,
రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు ఒంగోలు.....వాది

వర్సెస్

అన్నెం మల్లేశ్వరి .....ప్రతివాది

To

అన్నెం మల్లేశ్వరి, తండ్రి కోటేశ్ రావు
ప్రొప్. లక్ష్మి శ్రీనివాస మెడికల్ స్టోర్స్,
డోర్ నెంబర్.37-1-159/40,
సుందరయ్య భవన్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
ప్లాట్ నం.102, బాలాజీ టవర్స్,
అంజయ్య రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పైనెంబరు మీ పైదావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది:05-05-2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుప గలరు లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది
జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ 9397865123

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No : 81/2024

సానా వెంకట రమణారెడ్డి .... వాది

వర్సెస్

నాగినేని మాధవరావు వగైరా ....ప్రతివాదులు

To

D15) L.మహేశ్వర యాదవ్,
తండ్రి శ్రీశైల పాములేటి,
డోర్ నెంబర్ 8- 21/15,రాజానగర్,
గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం,అనువారికి,

పై నెంబరు దావాను వాది మీ మిద మరియు మరికొందరి మీద దావా పరిహారం నిమిత్తం దాఖలు చేయగా సదరు విషయం పై మీనోటీసు నిమిత్తం తేది 21-04-2025కి వాయిదా అయియున్నది సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల సదరు తేది న ఉదయం 10.30 నిమిషాలకి పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కునేది లేని యెడల మీ పరోక్షమందు శ్రీయుత కోర్టు వారు దావాను విచారించి తీర్మానించబడునని తెలుసు కోనేది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు
చక్కా బాలచన్నయ్య
అద్వకేట్, జిల్లా కోర్టు ఎదురు,
ఒంగోలు.

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయం - పెదపులివర్రు

ఆర్. సి నం:07/2025 - 26 **తేది : 10-04-2025**

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, పెదపులివర్రు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్డ్ దాఖలా ఈ క్రింది తెలిపిన అవసరమైన సామాన్లు సరఫరా చేయుట మరియు టెండర్ పద్ధతిపై సిబ్బంది పనిచేయుటకు గాను సీల్ వేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే గానీ వారి అనుమతి పొందిన వారిచే గాని ది.24-04-2025 ఉదయం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు ఉదయం 11:30 నిమిషాలకు హాజరైన టెండర్దారుల సమక్షంలో తెరవబడును. ధరావత్తు చెల్లించి రసీదును పొంది టెండర్ కు జతపరచవలెను. . ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్డ్

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ఎలక్ట్రికల్ సామాన్లు సరఫరా చేయుట,	200
2.	2025-26 సం.నకు చేతిపంపు విడిభాగాలు సరఫరా చేయుట, 200	
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ ఎస్ సామాన్లు సరఫరా చేయుట,	200
4.	2025-26 సం.నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట,	200
5.	2025-26 సం.నకు పబ్లిక్ హెల్త్ సామాన్లు సరఫరా చేయుట	200
6.	2025-26 సం.నకు టెండర్ పద్ధతి పై స్వీపర్గా పనిచేయుట పోస్టు-4	100
7.	2025-26 సం.నకు టెండర్ పద్ధతిపై పంపు ఆపరేటర్-1,	100
8.	2025-26 సం.నకు టెండర్ పద్ధతి పై ఎలక్ట్రీషియన్-1,	100
9.	2025-26 సం.నకు టెండర్ పద్ధతి పై ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేయుట-1,	100
10.	2025-26 సం.నకు టెండర్ పద్ధతిపై డైరెక్ట్ పంపింగ్ ఆపరేటర్-3,	100

స్థలం: పెదపులివర్రు సం// **కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు,**
పంచాయతీ కార్యదర్శి, పెదపులివర్రు

నిప్పటించి..ఆపై తానూ కాల్చుకొని..

బాపట్లలో దారుణం

ప్రజాశక్తి- బాపట్ల

ఓ మహిళ తనపై పెట్రోలు పోసుకొని, మరో వ్యక్తిపై పోసి నిప్పుటించుకున్న ఘటనలో ఇద్దరి గాయాలయ్యాయి. ఈ ఘటన బాపట్లలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్రాంత రైల్వే ఉద్యోగి తులాబందుల లక్ష్మినారాయణ రైల్వేస్టేషన్ ఎదురు ఐఆర్‌సిటిసి సెంటర్ నిర్వహిస్తున్నారు. ఆయన నల్లమోతు మాధవి అనే మహిళతో గత కొన్నేళ్లుగా వివాహేతుర సంబంధం పెట్టుకున్నాడు. ఈ క్రమంలో నారాయణ తన భార్య అరుణాదేవికి కంటి అపరేషన్ నిమిత్తం శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు తీసుకెళ్లాల్సి ఉంది. అయితే మాధవి మీకుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాదు వెళ్లవద్దని లక్ష్మినారాణను హెచ్చరించింది.



గాయపడిన క్షతగాత్రులు

అందుకు ఆయన అంగీకరించలేదు. శుక్రవారం ఉదయం టికెట్ కౌంటర్ వద్దకు చేరుకున్న మాధవి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను తనపై పోసుకుంది. అనంతరం లక్ష్మినారాయణపై పోసి నిప్పటించింది. రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఐఆర్‌సిటిసి బుకింగ్ కౌంటర్ నుంచి పొగలు రావడంతో స్థానికులు అప్రమత్తమై మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే మాధవి శరీరం 80 శాతం, లక్ష్మినారాయణ శరీరం 60 శాతం మేర కాలిపోయింది. క్షతగ్రాతులను బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి పరామర్శించి వారి వద్ద నుంచి వాంగ్మూలం రికార్డు చేశారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం లక్ష్మినారాయణ, మాధవిని గుంటూరు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వెట్టిచాకిరీ బాధితులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - రేపల్లె

వెట్టిచాకిరీకి గురైన బొబ్బర్లంక ఎస్‌టి కాలనీ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆర్‌డిఒక రామలక్ష్మికి సిపిఎం, కెవిపిఎస్, ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడతూ కూలీలను అమ్మకాలు,కొనుగోళ్లు చేసినా అందరికీ శిక్షలు పడేలా నిందితులపై ఎస్‌సి,ఎట్టి అట్రాసిటీ చట్ట ప్రకారం కేసు నమోదు చేసేలాగా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. కూలీలును అమ్మకాలు, కొనుగోలు చేసిన చెన్ను. అశ్వేశ్వరరావు, చెన్ను.కోటేశ్వరరావు, చెన్ను.వెంకటేశ్వరరావు చెన్ను. ఏగేసు పై కేసులు నమోదు చేయాలన్నారు. బాండెడ్ లేబర్ చట్ట ప్రకారం అందరికీ జరిమాని విధించాలన్నారు. సంవత్సరాలు పాటు జీవితం కోల్పోయ శ్రమదోపిడీకి గురైన ఎస్‌సిటి కుటుంబాలకు చట్టప్రకారం డబ్బులు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కెవిపిఎస్,ఐద్వా నాయకులు డి.అగస్టిన్, కె. నాంచారమ్మ, కె.ఆశీర్వాదం, జి.దానియేలు, కెవి.లక్ష్మణరావు, జి.ధర్మరాజు,వై.నవీన్ తదితరులు పాల్గొన్నారు

15 నుంచి చేపలవేట నిషేధం

ప్రజాశక్తి రేపల్లె

ఈనెల 15 నుంచి జూన్ 14 వరకూ 61 రోజులు సముద్రంలో చేపల వేటను నిషేధిస్తున్నట్లు మత్స్యశాఖ అభివద్ధి అధికారి షేక్ కౌసర్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో నిషేధిత కాలంలో సముద్రంలో మోటారు పడవలు ద్వారా వేట చేయకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఆంధ్రప్రదేశ్ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం 1994 అనుసరించి బోట్ల యజమానులపై చర్యలు తీసుంటామని తెలిపారు. బోట్లకు జరిమానా విధించి, బోటులో ఉండే మత్స్య సంపదను స్వాధీనం చేసుకుంటాని తెలిపారు. డీజిల్‌పై రాయితీ, ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తారని తెలిపారు.

పార్వతమ్మ మృతి పట్ల ఏలూరి సంతాపం

ప్రజాశక్తి- ఇంకొల్లు

చిన్నగంజాం మండలం గొనసపూడి గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి విక్రం నారాయణరావు నాయణమ్మ పార్వతమ్మ (93) శుక్రవారం ఆకస్మికంగా మతి చెందారు. పార్వతమ్మ మృతదేహానిన పలువురు సందర్శించి నివాళులర్పించారు. పార్వతమ్మ మతి పట్ల పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు.

వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- సంతమాగులూరు

వైసిపి ప్రభుత్వ విధానాల కారణంగా 12 వేల మంది విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమైనట్లు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.మండల పరిధిలోని ఏల్చూరు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 6 వసతి గృహాల నిర్మాణాలకు శుక్రకారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆరు నెలల్లోనే విద్యాలయాల వసతి గహాలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బాలికలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము



శంకుస్థాపనలో మంత్రి రవికుమార్

పనిచేస్తామన్నారు. ప్రాథమిక హక్కు అయిన విద్యను అందరికీ అందించడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.రవిబాబు, ఎంఇఒ కోటేశ్వరరావు, విద్యుత్ ఎఇ దీపక్ రెడ్డి, పాఠశాల ఎస్ఒ శ్రీలక్ష్మి, నాయకులు తేలప్రోలు రమేష్, డి.గాలెయ్య, చేవూరి వాసు రెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, ఎస్ గురు యాదవ్ పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి- సంతమాగులూరు

వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ మండల పరిధిలోని కొమ్మాలపాడు గ్రామంలో ముస్లిముల శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మసీదు సెంటర్ వద్ద నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

నాయకులు మాట్లాడుతూ వక్ఫ్‌సవరణ బిల్లులును వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య కమ్యూనిస్టు పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి మొహిద్దీన్ బాషా, ముస్లిం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుడిపై పెత్తందారుల దాడి

ప్రజాశక్తి- వేమూరు

రేషన్ డీలరు ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమ వ్యాపారం చేయటం సరికాదని చెప్పిన దళిత వ్యక్తిపై అగ్రవర్ణాల వారు దాడి చేసిన ఘటన కొల్లూరు మండలం చింతలంక గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పెదలంక గ్రామానికి చెందిన రేషన్ డీలరు ఉప్పు వెంకటేశ్వరరావు తన ఇద్దరు కుమారులతో కలిసి పేద లంక, చింతలంక తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. చింతలంక గ్రామానికి చెందిన తోడేటి సురేష్ ఇంటి వద్దకు వెళ్లి బియ్యం ఉంటే తీసుకురండి కొనుగోలు చేస్తామని చెప్పారు. దీంతో సురేష్ ఇంటి నుంచి బయటకు వచ్చి రేషన్ డీలర్ ఇలా



గాయపడిన తోడేటి సురేష్

బియ్యం కొనుగోలు చేయటం సరికాదని తెలిపారు. దీంతో వెంకటేశ్వర రావు ఆయన కుమారులు గతంలోనూ ఇలా బియ్యం కొనుగోలు అడ్డుకు న్నావు అంటూ ఆగ్రహించారు. అనంతరం కొద్దిసేపటి తర్వాత సురేష్ తమ పొలానికి వెళుతుండగా మార్గ మధ్యంలో కాపు కాసిన వెంకటేశ్వర రావు ఆయన కుమారులు కలిసి సురేష్‌ను కులం పేరుతో దూషిస్తూ అతనిపై దాడికి పాల్పడ్డారు. దీంతో సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు క్షతగాత్రుడిని 108 వాహనం ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఉప్పు వెంకటేశ్వరరావుపై చింతల గ్రామ దళితుల భూవ్యవహారంలో అట్రాసిటీ కేసు నమోదు చేసిఉంది. ప్రస్తుతం బెయిల్‌పై బయట తిరుగుతున్నాడు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-పర్చూరు : పర్చూరు లోని బిఎ ఆర్ మరియు టిఎ జూనియర్ కళాశాల ఆవరణలో గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, పర్చూరులోని చిన్మయ మిషన్, జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాబోలు ఉదయభాస్కర్ శుక్రవారం తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్లతో, ఓటర్ కార్డు, ఆరోగ్యశ్రీ జిరాక్స్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు. కంటి పరీక్షల అనంతరం ఆపరేషన్లు అవసరమైన ఉచితంగా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉదయభాస్కర్ తెలిపారు.

టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి- అమృతలూరు : అమృతలూరు మండల టిడిపి విస్తతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో సభ్యత్వ నమోదు అయినట్లు తెతలిపారు. తొలుత వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన గొట్టిపాటి పూర్ణకుమారి భాను గంగాధర్ ఎమ్మెల్యే ఆనందబాబుకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తూనుగుంట్ల సాయి బాబా, భాను గంగాధర్, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-పర్చూరు : చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యంగా జీవించవచ్చుని సిడిపిఒ జి. సుభద్ర తెలిపారు. పర్చూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. తక్కువ ఖర్చుతో పౌష్టికాహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో చిన్నారుల తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలాన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలన్నారు. ముర్రుపాల ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దీపాదేవి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ముర్రుపాలతో బిడ్డకు ఆరోగ్యం

ప్రజాశక్తి - పంగులూరు : అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు ఎంతో అవసరం అని, అవి బిడ్డకు ఆరోగ్యాన్ని ఇస్తాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజ తెలిపారు. మండలంలోని అలవలపాడు గ్రామంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ గర్భం దాల్చిన సమయం నుంచి డెలివరీ అయి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. బిడ్డలకు అవసరమైన పోషక పదార్థాలను నిరంతరం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వరలక్ష్మి ,కల్పన, ముంతాజ్, షాహీనా పాల్గొన్నారు.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల


ప్రజాశక్తి - అద్దంకి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్దంకి యూనిట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 26న ఉదయం 10గంటలకు అద్దంకి లోని గీతామందిరంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించనున్నట్లు యూనిట్ బాధ్యులు షేక్ మస్తాన్ తెలిపారు. అద్దంకి యూనిట్ పరిధిలోని అద్దంకి, పంగులూరు, కోరిశపాడు విశ్రాంత ఉద్యోగులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ పత్రాన్ని అద్దంకి మండల యూనిట్ బాధ్యులు షేక్ మస్తాన్,టి. కష్ణయ్య, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మారం కోటేశ్వరరావు శుక్రవారం విడుదల చేశారు. సమాచార నిమిత్తం నోటిఫికేషన్ పత్రాన్ని ఎన్నికలు నిర్వహిస్తున్న గీతామందిరం,ఉద్యోగుల విశ్రాంత భవనం అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

తహశీల్దారు కార్యాలయం, పోలీసు స్టేషన్‌లో సిపిఎం వినతి

ప్రజాశక్తి- బట్టిప్రోలు

పేదల జీవితాలతో ఆడుకుంటున్న ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలని, ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న పార్వతిబాయి కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ కోరుతూ తహశీల్దారు కార్యాలయం, పోలీసు స్టేషన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు టి. కష్ణమోహన్ మాట్లాడుతూ ఫైనాన్స్ కంపెనీలు రిజర్వ్ బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా అప్పులు ఇచ్చి పేదలను వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అలాంటి సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు చెన్నకేశవ కాలనీకి చెందిన బాణావత్ పార్వతి బాయి అనే గిరిజన మహిళ ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలో తమ ఇంటి పట్టా తాకట్టుపెట్టి రూ.రెండు లక్షల రూపాయలు రుణం తీసుకున్నట్లు తెలిపారు. అప్పును వాయిదా పద్ధతుల్లో చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో రెండు, మూడు వాయిదాలు చెల్లించలేదని తెలిపారు. ఆ కంపెనీ సిబ్బంది ఆమె ఇంట్లోని సామగ్రిని తీసుకెళ్లినట్లు తెలిపారు. వారం క్రితం ఆమెను దారుణంగా హింసించినట్లు తెలిపారు. అవమానం తాళ్లలేక పార్వతిబాయి ఈ నెల 8న తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. పార్వతి బాయి మృతికి కారణమైన ఫైవ్ స్టార్ కంపెనీ నుంచి ఆమె కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇప్పించాలన్నారు. కంపెనీ సిబ్బంది ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి.సుధాకర్, మండల కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ, కె. రామస్వామి, పి. మనోజ్, కొల్లూరు మండల కార్యదర్శి వి. వెంకట్రామయ్య పాల్గొన్నారు.


ఎంఆర్‌ఐ కి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు


రేష్మను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

బాపట్ల విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి బాపట్ల

బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని షేక్ రేష్మ జాతీయ కబడ్డీ క్యాంపుకు ఎంపికైనట్లు హైస్కూల్ పీడీ కత్తి శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ కబడ్డీ క్యాంపునకు ఎంపికైన రేష్మను బాపట్ల కబడ్డీ క్లబ్ , మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. పాఠశాల పీడీ కత్తి శ్రీనివాసరావు పర్యవేక్షణలో శిక్షణ పొందిన రేష్మ బీహార్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ క్యాంపులో పాల్గొననుంది. శిక్షణ అనంతరం బహ్రయిన్ దేశంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పీడీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఒ పాల్ , శైలజ, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు విన్నకోట సత్య ప్రసాద్, కె. సత్యనారాయణ, తోట రామాంజనేయులు, గంట శివశంకర్, ఖాజా ఖాన్, శ్రీరామ శర్మ, పి.సి సాయిబాబు, నాగేశ్వరరావు, ఎం సాయికుమార్, రేష్మ తల్లిదండ్రులు షేక్ జాన్ బాషా, షేక్ కరిమున్నిసా పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వాలీబాల్ బాలుర జట్టు జాతీయ స్థాయి పాటీలలో విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం తెలిపారు. తిరుపతిలోని ఎస్‌వి. యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజిలో ఇటీవల స్పార్క్-2025 సందర్భంగా జాతీయ స్థాయిలో గేమ్స్ మరియు స్పోర్ట్స్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా వాలీబాల్ పోటీలలో20 జట్లు పోటీపడగా సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు ఫైనల్స్‌లో మోహన్ బాబు యూనివర్సిటీ జట్టుపై వరుస సెట్లలో గెలిచి విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకుడు కె. జగదీష్ బాబు తెలిపారు. వాలీబాల్ జట్టులో ఆర్.రమణ, జి.తేజారెడ్డి, జి. మైఖెల్, కె.సన్ని, కె. సాయికుమార్, కె. డేని, డి. చంద్ర శేఖర్, కె. ఆండ్రూస్, టి.నాని, జి. సాయి కష్ణ, ఎన్. చంద్ర శేఖర్, ఎం. రేవంత్ పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. విజేతలకు శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎస్.రావు, డైరెక్టర్ అక్రిడిటేషన్స్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి. రమణ మూర్తి ,వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి- అద్దంకి

మండల పరిధిలోని విత్తన దుకాణాల్లో రాష్ట్ర స్థాయి తనిఖీ బందం సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బాల భాస్కర్, ఎఒ మోహన్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు దుకాణాల్లో బీటీ పత్తి రకాలలో ప్రభుత్వం నిషేధించిన హెర్బిసైడ్ ట్రేట్‌కు సంబంధించిన ప్రత్తి విత్తనాల గురించి ఆరా తీశారు. అయితే ఆ దుకాల్లో స్టాక్ లేదు. ఈ సందర్భంగా మార్యాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకిఎఒ కొర్రపాటి వెంకట కృష పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కొల్లూరు

విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా చిలుమూరు మరియు ఈపూర్ లంక సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఎఇ తెలిపారు. చిలుమూరు, కొత్త చిలుమూరు, ఈపూరు, అనంతవరం, ఈపూరు లంక ,చింతల్ లంక ,పెదలంక, చిలుమూరు లంక ,సుగుణ లంక, అన్నవరపు లంక ,మరియు కనిగిరి లంక గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎఇ తెలిపారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి : మంత్రి

ప్రజాశక్తి-బల్లికురవ

కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడూ అండగా ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలతిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్సిడీపై ప్రభుత్వం అందజేసిన వ్యవసాయ ఉపకారణాలను రైతులకు పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులకు11 తైవాన్ స్ప్రేయర్లు, రోటావేటర్, పవర్ వీడర్, రెండు గొర్రులు, బ్యాటరీ స్ప్రేయర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కుమారి, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.


యంత్రపరికరాలు అందజేస్తున్న మంత్రి


నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

గ్యాస్ ధర తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి - ముండ్లమూరు

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గ్యాస్ ధర తగ్గించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను దారాధత్వం చేస్తూ వారిని కుబేర్లను చేస్తుందన్నారు. పేదలపై భారాలు మోపుతుందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ గ్యాస్, పెట్రోల్, డీజిల్, రేట్లు తగ్గించక పోగా పెంచుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.హనుమంతరావు, జి.సత్యం, బి.రాజా రమేష్, జి.ఎర్రయ్య, పి.హనుమయ్య, జి.వెంకటయ్య, యు.నరసింహారావు, జి.శ్రీను బి.కోటేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కోన ప్రీమియర్ లీగ్ విజేత

చిన్న పులుగువారిపాలెం జట్టు

ప్రజాశక్తి - కర్లపాలెం

కర్లపాలెం మండలం నర్రావారి పాలెం గ్రామంలో నిర్వహిస్తున్న కోన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌తో శుక్రవారం ముగిసింది. చిన్న పులుగవారిపాలెం జట్టు నర్రవారిపాలెం జట్టుపై 4 పరుగులు తేడాతో విజయం సాధించి మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. మొదటి బ్యాటింగ్ చేసిన చినపులుగువారి పాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 105 సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నర్రవారిపాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 101 పరుగులు మాత్రమే సాధిం చింది.ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆఖరికి విజయం చిన పులుగువారిపాలెం జట్టును వరించింది. మూడవ బహుమతిని పేరలి జట్టు సాధించింది. ఈ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఆట్ల ఉర్లరెడ్డి, బెస్ట్ బ్యాట్స్మెన్‌గా పేరలికి చెందిన జోసెఫ్, బెస్ట్ బౌలర్ గా శశి, బెస్ట్ ఆల్ రౌండర్‌గా యల్లావుల వంశీకష్ణ బహుమతులు అందు కున్నారు. ఎంపిపి యారం వనజ, వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు, పిట్టలవానిపాలెం కన్వీనర్ లీల శ్రీనివాస్ రెడ్డి, బండ్లమ్మ తల్లి దేవ స్థానం మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మార్పు బెనర్జీ, మార్పు రత్నం విజేతలకు బహుమతులు అంద జేశారు. విజేతలకు మొదటి బహుమతిని ప్రముఖ వ్యాపారవేత్త కోన నిఖిల్, రెండవ బహుమతిని మార్పు బెనర్జీ, మూడో బహుమతి యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. వ్యక్తిగత బహుమతులను నర్రా సుబ్బారావు, మరక రాజు, నర్రా గోపి, మరక మాధవ గోపి, నర్రా నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో డబ్బుకూటి పథ్వీరాజ్ అక్కల వెంకయ్య స్వామి యల్లవూల మణికంఠ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

'సెయింట్‌ఆన్స్'లో వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలో బిటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం మూడో సంవత్సరం విద్యార్థులు గురువారం వీడ్కోలు సభ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీశ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీలపై దష్టి సారించాలన్నారు. వాటిపై ప్రత్యేక శిక్షణను పొందితే అధిక వేతనముతో కూడిన ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి లక్ష్మీతులసి చావలి మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవలన్నారు. వాటిపై పరిశోధన గావించి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ మూడవ సంవత్సరం విద్యార్థులు ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ సందేశాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రకమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమములో సియస్ రావు, ఆర్‌వి.రమణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనానరు.


విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న అధ్యాపకులు

నాణ్యమైన వైద్య విద్యకు ప్రాధాన్యత

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- జిజిహెచ్‌లో క్యాథ్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నాణ్యమైన వైద్య విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన వివరించారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 6.06 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన గుండె సంబంధిత పరీక్షా కేంద్రం (క్యాథ్ ల్యాబ్)ను మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్‌లో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిజిహెచ్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేద ప్రజలకు రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నామని, ప్రివెంటివ్ మెడిసిన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన సర్జరీలు జిజిహెచ్ వైద్యుల నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయన్నారు. క్యాథ్‌లాబ్ ప్రారంభం అనంతరం స్పెషల్ సర్జరీ వార్డ్‌లో సర్జరీ జరిగిన వారితో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. సర్జికల్ ఆంకాలజీ విభాగంలో అంకాలజిస్ట్ డాక్టర్ కిషన్‌బాబు, డాక్టర్ కిషన్ బాబు, డెంటల్ విభాగాధిపతి డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, ఈఎన్‌టి విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్‌ను మంత్రి అభినందించారు



క్యాథ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు సత్యకుమార్, స్వామి

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. రిమ్స్ లో పారిశుధ్యం, సెక్యూరిటీ సేవలు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవల పట్ల ప్రజల్లో భరోసా కల్పించి వారికి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. రిమ్స్ అభివద్ధికి తన వంతు కషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మంత్రులు తిలకించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రిమ్స్ ఆవరణంలో వైద్య విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున, ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ఏడుకొండలు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ మాధవీలత, కార్డియాలజిస్ట్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిజిహెచ్ వైద్యులు, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకేయూలో పూలే జయంతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

స్థానిక ఏ.కే.యూ సమావేశపు హాలులో శుక్రవారం నాడు పూలే, అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో తొలుత పూలే, అంబేద్కర్‌ల చిత్రపటాలకు ప్రొఫెసర్ హరిబాబు, ప్రొఫెసర్ రాజమోహన్‌రావు పూల మాలలు వేసి.. నివాళులర్పించారు.

జిజిహెచ్‌లో..

ఒంగోలు కలెక్టరేట్: పూలే జయంతి వేడుకలు జిజిహెచ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. బొప్పరాజు సిద్దావలీ, వెంకటరావు, ఊసా వెంకటేశ్వర్లు, సూర్య నారాయణ, మల్లికార్జున పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బొడ్డు భాస్కరరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బొడ్డు భాస్కరరావు 35 ఓట్ల తేడాతో గెలుపొందారు. శుక్రవారం ఒంగోలు బార్ అసోసియేషన్ ఎన్నికలు సంఘ హాలులో ఉత్సాహంగా జరిగాయి. ఎన్నికల అధికారులుగా పి శ్రీనివాస్ గుప్తా, కెఆర్‌టి తిమోతి పాల్, షేక్ సందాని, బద్దిపూడి శ్రీనివాసరావు డిఎస్‌కె చక్రవర్తి జోసఫ్ వ్యవహరించారు. ఒంగోలు బార్ అసోసియేషన్‌లో 817 మంది ఓటర్లు ఉండగా 694 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్షునిగా పోటీ చేసిన బొడ్డు భాస్కరరావు 221 ఓట్లు, చావలి రమేష్ బాబు 186, గోకనకొండ శ్రీనివాసరావుకి 143 నాయుడు ఈశ్వరరావుకి 30, పిఎస్‌వి సత్యనారాయణ రెడ్డికి 97 కృష్ణ యాదవ్ 12 ఓట్లు వచ్చాయి. బొడ్డు భాస్కరరావు చావలి రమేష్ బాబుపై 35 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన మోటుమర్రి బలరాంకి 379 ఓట్లు రాగా ప్రత్యర్థి సిహెచ్ కృష్ణమూర్తి 289 ఓట్లు వచ్చాయి. 90 ఓట్ల మెజార్టీతో ఎం.బలరాం విజయం సాధించారు. మహిళా ప్రతినిధిగా తోట రాగ సుధారాణి 392 ఓట్లు రాగా ప్రత్యర్థి దీపలతా 229 ఓట్లు వచ్చాయి. తోటరాగ సుధారాణి 163 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పదవికి జగజ్జీవన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రంథాలయ కార్యదర్శిగా గంటా శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా గ్రేస్ కుమారి, కోశాధికారిగా సంపత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలు బార్ అసోసియేషన్‌కు ఎన్నికైన వారిని తోటి న్యాయవాదులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



బొడ్డు భాస్కరరావు

ఉత్సాహంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

నాదస్వరం@చిన్నమౌలానా

- కళను ప్రపంచవ్యాప్తం చేసిన జిల్లా వాసి
- పలు అవార్డులు ఆయన సొంతం
- నేడు చిన్నమౌలానా 26వ వర్ధంతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మంగళ వాయిద్యం పేరు చెప్పగానే మదిలో మెదిలే పేరు షేక్ చిన్న మౌలానా. నాదస్వరం కళను ప్రపంచవ్యాప్తం చేసిన చేసిన మహోన్నత వ్యక్తి. నాదస్వర విద్వాంసునిగా కీర్తి గడించారాయన. నాదస్వరాన్ని తన ప్రాణప్రదంగా చేసుకొని జీవించిన గొప్ప సంగీత స్రష్ట షేక్ చినమౌలానా. ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలోని కరవది గ్రామం లో 1994 డిసెంబర్ 3న జన్మించారు. తల్లి బీఐన్కు తండ్రి ఖాశిం సాహెబ్, గొప్ప నాదస్వర విద్యాంసుడు. తండ్రి వద్దనే తాను నాదస్వరాన్ని చిన్నతనం నుండి షేక్ చిన్న మౌలానా అభ్యసించారు. 'తన పిన తండ్రి మాదార్ సాహెబ్ కూడా గొప్ప నాదస్వర విద్యాంసులనీ, వంశీయులు కరపది గ్రామంలో గల స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో సుమారు మూడు తరాలుగా, అనేక సంవత్సరాల నుండీ నాదస్వరం వాయించేవారని మౌలానా చెబుతుండే వారు. ఆయన వంశీయులు విద్వాన్ దాం సాహెబ్, రా వారి పాలెం భారం సాహెబ్, కామ్మూర్ దాదా సాహెబ్, చిలుకలూరిపేట వాస్తవులు పెద మౌలా, చిన మౌలా సోదరులు, కొమ్మూర్ సోదరులు పెంటూ సాహెబ్, సిలార్ సాహెబ్ నాదస్వరం వాయించడంలో నిష్ణాతులు. సావేరి, అభేరి, కళ్యాణి, బిలహరి, కేదారగౌళ రాగాలను మధుర మనోహరంగా అలపిస్తూ నాదస్వర సంగీత విద్యాంసులుగా ప్రఖ్యాతి చెందారు. తమిళనాడులో నాదస్వరానికి మంచి ఆదరణ ఉండటంతో ఆ జిల్లా నాచియార్ కోయల్ రాండొరై కల్లు సోదరులు వద్ద కొంత కాలం శిష్యరికం చేశారాయన. 1964 వరకు స్వగ్రామం కరపదిలోనే వున్న షేక్ చినకప మౌలానా తరువాత తన మకాంను శ్రీరంగం మార్చి–అక్కడే కడదాకా స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.



మౌలానాకు వచ్చిన అవార్డులు (ఫైల్)

పలు సన్మానాలు అందుకున్న మౌలానా

దాదాపు 1964 నుండి తమిళనాట ఆయనకు సన్మానం జరగని సభ అంటూ ఏదీలేదనే చెప్పాలి. మంగళవాద్య విశారద పలు సభలలో సన్మాన సత్కారాలు మౌలా అందుకున్నారు. తమిళనాడులోని కామరాజు నాడార్ నాటి తమిళనాడు గవర్నర్లు కేకే పాషా, అనాటి ముఖ్యమంత్రి ఎంజి రామ చంద్రన్ వంటి ప్రముఖుల సన్మానాలు అందుకున్నారు. కీర్తిశేషులు, అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ, అప్పటి భారత రాష్ట్ర పతులు వివి గిరి, ఫకృద్దీన్ అలీ అహ్మద్ షేక్ చిన్న మౌలానా ప్రతిభను కొనియాడుతూ సత్కరించారు. 1972లో భారత స్వాతంత్ర్యం రజతోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీ ఎర్రకోటలో వీరికి ఘన సన్మానం జరిగింది. అమెరికా, కెనడాలలోని పలు సంగీతాభిమానులు నూయార్కు నగరంలోని వాసరు కాలేజీ 'నాదస్వర ఆచార్య వంటి బిరుదును మౌలానాకు ప్రదానం చేశారు. నాదస్వరంలో 'పద్మశ్రీ' అవార్డు అందుకున్న ప్రప్రథములు.



1999 ఏప్రిల్ 13న శ్రీరంగంలోనే షేక్ చినమౌలానా తుదిశ్వాస విడిచారు. ఆయన సంగీత వారసత్వాన్ని ఆయన మనుషులు కరవధికి చెందిన షేక్ కాసింసాహెబ్, బాబు సాహెబ్‌లు కొనసాగిస్తూ తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన విధ్యంసులుగా ప్రస్తుతం పని చేస్తున్నారు. తాత వారసత్వాన్ని పోగొట్టుకోకుండా శ్రీరంగంలో తారద నాదస్వర కళాశాలను కొనసాగిస్తున్నారు. ఇంతటి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాదస్వర విద్వాంసుడు షేక్ చిన్న మౌలాసాహెబ్‌కు విగ్రహం గానీ, ఆడిటోరియం గానీ జిల్లా కేంద్రంలో గానీ, కరవది గ్రామంలో గానీ లేకపోవడం నిరాశకు గురిచేస్తోందని సంగీత కళాభిమానులు అంటున్నారు.



నివాళులర్పిస్తున్న బూచేపల్లి

పూలే మార్గం అనుసరణీయం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ


బడుగువర్గాల అభ్యున్నతికి జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మా జ్యోతిరావుపూలె మార్గం అనుసరణీయమని పలువురు పేర్కొన్నారు. పూలే జయంతి సందర్భంగా శుక్రవారంనాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పూలే చిత్రపటానికి ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , దర్శి శాసన సభ్యులు, ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్,ఒంగోలు నియోజకవర్గ ఇంఛార్జి చుండూరు రవి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఎల్‌బిజి భవన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

ఎల్‌బిజి భవన్‌లో..

ఒంగోలు సిటీ : జ్యోతిరావు పూలే నేటి తరానికి ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. పూలే జయంతి కార్యక్రమం శుక్రవారం నాడు జిల్లా ప్రజాసంఘాల కార్యాలయం ఎల్బీజీ భవన్ లో రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు టంగుటూరి రాము అధ్యక్షతన నిర్వహించారు.తొలుత పూలే చిత్రపటానికి వత్తిసంఘాల నాయకులు డాక్టర్ రాచకొండ వెంకట కష్ణయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. గొర్రెలు, మేకల పెంపకందారుల రాష్ట్ర కన్వీనర్ కిలారి పెద్దబ్బాయి, కె.వి.పి.యస్ జిల్లా కార్యదర్శి రఘురాం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలకోటయ్య, డివైఎఫ్ఐ కార్యదర్శి బాబు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా రజక వత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి రాయల మాలకొండయ్య, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, జిల్లా రజక వత్తిదారులసంఘం ఉపాధ్యక్షులు చీమకుర్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

పూలే ఆశయ సాధన కోసం కృషి

పూలే జయంతి సందర్భంగా కెవిపిఎస్, చేతివృత్తి దారుల జిల్లా సంఘాల ఆధ్వర్యంలో కొత్త కూరగాయల మార్కెట్ వద్ద పూలే విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, జిల్లా చేతివృత్తి దారుల సంఘం సమన్వయ కన్వీనర్ తోట తిరుపతి రావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేశపోగు మోజేష్, నాయకులు నారాయణ, ఏపీ గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య, జిల్లా అధ్యక్షులు టంగుటూరి రాము, రాచకొండ కృష్ణయ్య, చీమకుర్తి కోటేశ్వరరావు, సిహెచ్ యానాది రావు, వి.మల్లికార్జున, గోపాల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి1 పరిధిలో 33 కెవి హాస్పిటల్ ఫీడర్ చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం కారణంగా మున్సిపల్ ఆఫీస్, శివాలయం, సివిఎన్ రీడింగ్ రూమ్, ఏనుగు చెట్టు, మాతా శిశు వైద్యశాల, కోర్టు సెంటర్, శ్రీగిరి, రాజాపానగల్ రోడ్, ఖద్దరు ఆఫీస్ రోడ్, పోస్ట్ ఆఫీస్, ఫోర్ పోల్ స్ట్రక్చర్, గద్దలగుంట,సాయిబాబా గుడి ఎదురు రోడ్డు, తదితర ప్రాంతాలలో శనివారం ఉదయం 7 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఇఇ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు.

గిట్టుబాటు ధరకు పొగాకును కొనాలి



మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-కొండపి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు రైతుల పట్ల మొద్దు నిద్రవిడనాడి రైతులు పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించేవిదంగా కృషి చేయాలని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక జెండా చెట్టు దగ్గర విలేకర్ల సమావేశంలో ఆయన శుక్రవారం మాట్లాడారు. పొగాకు కొనుగోళ్లు ప్రారంభం నుంచి రైతులకు ఆశించిన మేరకు పొగాకు బోర్డు కొనుగోళ్లు ప్రారంభించలేదని అన్నారు. ఇప్పుడు పలుకుతున్న ధరలు ఏమాత్రం రైతులకు గిట్టుబాటు కల్పించే విదంగా లేవన్నారు. పొగాకు కొనుగోళ్లు ఇతర రాష్ట్రాలలో కిలో రూ.300పైగా ధరలు పలుకుతుంటే మన రాష్ట్రంలో సరాసరి రూ.250పైగా పలుకుతున్నాయని అన్నారు. ఇప్పటికే పొగాకు బోర్డులో నోబిడ్లు ఎక్కువగా కనపడుతున్నాయని అన్నారు. రైతులు ఎదో ఒక ధరకు ఇచ్చే విదంగా చేసే పయత్రంలో పొగాకు బోర్డు అధికారులు ఉన్నారని అన్నారు. పొగాకు ధరలు రోజురోజుకు పెరుగుతాయని రైతులు ఎదురు చూస్తుంటే ధరలు మాత్రం రోజురోజుకు దిగజారిపోతున్నాయని అన్నారు. కనీస మద్దతు కిలో రూ.300పైగా ఉంటే రైతులు అప్పుల ఊబిలో పడకుండా ఉంటారని అన్నారు. ఇప్పుడున్న ధరలు చూస్తే పొగాకు రైతులకు ఖర్చులకు కూడా వచ్చే పరస్థితులు కనపడలేదని అన్నారు. పొగాకు రైతులకు మేలు జరగాలంటే ఇప్పుడు ఉన్న ధరలు సరిపోవని, ధరలు దిగజారకముందు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో ఇదే పరిస్థితి ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్ఫెడ్ ద్వారా రూ.200 కోట్లు తీసుకొని వచ్చి పొగాకు ధరలను స్థిరీకరించారని అన్నారు. ఇప్పుడున్న అధికార ప్రభుత్వం పొగాకు రైతులపై దృష్టి సారించి వెంటనే మార్ఫెడ్(సొసైటి) ద్వారా రూ.200 నుంచి రూ.300 కోట్లు తీసుకొచ్చి సొసైటి ద్వారా పొగాకు కొనుగోళ్లు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. మార్ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేసి ధరలను స్థిరీకరణ చేయాలి, ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు మానుకొని రైతులకు గిట్టుబాటు ధరలపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చి రెడ్డి, వైసిపి కన్వీనర్ అరికట్ల కోటిలింగయ్య, వైస్ ఎంపీపీ రావులపల్లి కోటరాజు, వన్నూరు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, బొక్కిసం సుబ్బారావు, బచ్చలకోటు మండవ మాలకొండయ్య, దివి శ్రీనివాసరావు, పర్చూరు శ్రీనివాసరావు, మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గౌరెడ్డి రమణారెడ్డి, నెన్నూరుపాడు రమణారెడ్డి, పరుచూరి సుబ్బయ్య, మోపర్తి నారాయణ, రామయ్య, కోడిపిల్ల ప్రసాద్, శేషు, రాజబాబు, శంకర్, శివకష్ణ, బ్రహ్మయ్య, కార్తీక్, కోటి, కోర్నేలు, యాకోబు, నజీర్, వినోద్, మహేష్, సాంబశివరావు, సుల్తాన్, మస్తాన్, వేణు, శశి పాల్గొన్నారు.

కొండపి : నియోజకవర్గంలోని టంగుటూరు, మర్రిపూడి, పొన్నలూరు, కొండేపి, జరుగుమల్లి మండలాల్లో పొగాకు రైతులకు కనీసం మద్దతు ధర దొరకక తీవ్ర నష్టాల్లో గురవుతున్నారని కొండేపి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీపతి సతీష్ తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు మురళి, రిటర్నింగ్ అధికారి అరక కుమార్‌కు వినతి పత్రం అందచేశారు. పొగాకు బోర్డు వేలం అధికారులు ఆర్భాటంగా క్వింటాకు రూ.28వేలు మొదటి రెండు రోజుల్లో ఇచ్చి వారం తిరగకముందే రూ.24వేలకు పడిపోయిందని తెలిపారు. ఇది కేవలం దళారులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం తప్ప వేరొకటి కాదని ఆరోపించారు. పొగాకు కొనుగోలు దారులు వేరే రాష్ట్రంలో కొనుగోలు చేస్తున్నారని, అందువలన ఇక్కడ రేట్లు తగ్గాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ జోక్యం చేసుకొని పొగాకు రైతులకు క్వింటాకు రూ.30వేలలు వచ్చే విధంగా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ వై చంద్రశేఖర్, సిపిఐ కార్యదర్శి ఆర్ లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు కెజి మస్తాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు, జి పోలయ్య పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

మగ్గిన పొగాకునే అమ్మకానికి తీసుకురావాలి



టంగుటూరు లో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి - టంగుటూరు

పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు వేలం కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. పొగాకు వేలం ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందరూ మండెల్లో మగ్గిన పొగాకునే బెళ్లు కట్టుకుని అమ్మకానికి తీసుకురావాలని తెలిపారు. మార్కెట్‌కి అనుగుణంగా బేళ్లు తీసుకురావాలని సూచించారు. బేళ్ళు అమ్మకానికి తెచ్చేటపుడు తేమ, వేడి లాంటివి లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న మార్కెట్ దష్ట్యా తెలపరి పొగాకు, నీళ్ల కట్టిన పొగాకును తీసుకురావోద్దని తెలిపారు. కొన్ని కంపెనీ వాళ్ళు కొనుగోలు చేసిన బేళ్ళలో అన్య పదార్థాలు ఉన్నందున కస్టమర్స్ వాటిని తిరస్కరించారని తెలిపారు. అందువలన రైతులందరూ తమ బేళ్లలో ఎటువంటి పొగాకేతర పదార్థాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. కంపెనీ కొనుగోలు దారులకు అన్ని రకాల గ్రేడ్ పొగాకును కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు తీసుకువచ్చిన బేళ్ళు అన్నిటినీ నో బిడ్స్ లేకుండా మంచి సరాసరి ధరతో కొనుగోలు చేయాలని కంపెనీ వాళ్ళకి సూచించారు. తూర్పు నాయుడుపాలెం, కాకుటూరి వారిపాలెం గ్రామ రైతులు వేలంలో పాల్గొన్నారు. రైతులు మగ్గిన పొగాకు బేళ్ళను పొగాకు బోర్డు వేలం నకు తీసుకు రావాలని, రైతులు అత్యధిక ధర పొందాలని టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. టంగుటూరు పొగాకు బోర్డులో 105 బేళ్లు తిరస్కరించినట్లు తెలిపారు. వేలం కేంద్రానికి బోర్డు పరిధిలోని తూర్పునాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాల రైతులు 502 బేళ్ళు అమ్మకానికితెచ్చారు. అందులో 397 బేళ్ళు కొనుగోలు చేయగా, 105 బేళ్ళు వివిధ కారణాల చేత వ్యాపారులు తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.280, అత్యల్ప ధర రూ.230, సరాసరి ధర రూ.261.70 పలికింది.

కొండపి : స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర కేజీ రూ.258.83 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి సునీల్ కుమార్ తెలిపారు. కట్టవారిపాలెం, నర్సింగోల్ గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 490 బేళ్లను తీసుకుని వచ్చారు. అందులో 408 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 82 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.240గా నమోదయింది. వేలంలో 16 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో సురేష్, బూచేపల్లి

ప్రజాశక్తి.టంగుటూరు

జరుగుమల్లి మండలం తూమాడు గ్రామంలో వైసిపి నాయకులు కసిరెడ్డి చిన్న కోటిరెడ్డి కుమారుడు భాస్కర్‌రెడ్డి వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, వైసీపి జిల్లా అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



వరుడిని ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి సురేష్, బూచేపల్లి



వివాహ వేడుకల్లో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

వధూవరులకు 'బూచేపల్లి' ఆశీర్వాదం

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని పొదిలి రోడ్డులోని వనిపెంట వెంకట నారాయణ రెడ్డి కుమార్తె మల్లేశ్వరి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం పాల్గొని కాబోయే వధువును ఆశీర్వదించారు. కొత్తపాలెం లోని వైసీపీ కార్యకర్త జెంగా వారి వివాహానికి హాజర య్యారు. కురిచేడు రోడ్డులోని పిటిఎస్ కళ్యాణ మండపంలో జరిగిన వేముల వీరుసాహెబ్ కుమార్తె నదిహా వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న కదిరి బాబురావు

మాజీ ఎమ్మెల్యే 'కదిరి' ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని కోవిలంపాడు పంచాయతీలోని మిట్టపాలెం ఎస్సీ కాలనీకి చెందిన డికాల శాంతి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు రూ.40 వేలు, కోవిలంపాడు గ్రామానికి చెందిన గోను చంద్రశేఖ ర్‌రెడ్డి రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. గృహం నిర్మాణానికి శుక్రవారం నగదు మొత్తాన్ని రూ.60వేలు శాంతి కుటుంబానికి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్నగౌడ్, ఉప సర్పంచ్ టి బాబురావు, పట్నం తిరుపతయ్య, కళాశాల ఇంజినీర్ శ్రీనివాసులు, డి మాలకొండయ్య, షేక్ నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.



గ్రామాల్లో పాల ఉత్పత్తి పరిశీలిస్తున్న పోలీసులు

కల్తీ పాలపై పోలీసుల నిఘా

ప్రజాశక్తి-దర్శి

దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల పరిధిలో గతంలో పాలు కల్తీ జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని నిఘబెట్టి అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ దామోదర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, దర్శి సీఐ వై రామారావు ఆధ్వర్యంలో ప్రణాళిక రచించుకొని గత పది రోజుల నుండి ఆకస్మిక దాడులు చేశారు. దర్శి సీఐ వై రామారావు మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సిబ్బంది అందరికీ ఒక్కొక్కరికి ఒకటి రెండు గ్రామాలను కేటాయించినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పోలీస్ సిబ్బంది ఎంతమంది పాలు సేకరిస్తున్నారు? వారికి ఎవరెవరు రైతులు పాలు పోస్తున్నారు? ఆ రైతులకు ఎన్ని ఆవులు, గేదెలు ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నారు. ఉన్న ఆవులు, గేదెలకు తగ్గట్టుగా కేంద్రానికి పాలు వస్తున్నారా లేదా అదనంగా పోస్తున్నారా అనే వివరాలను కూడా సదరు విలేజ్ అడాప్టెడ్ పోలీసు సిబ్బంది ద్వారా సేకరించి, ప్రతిరోజు గ్రామాల్లో పాలు పితికే సమయాల్లో పోలీసు సిబ్బంది లుంగీలు, పంచలు, తల గుడ్డలు కట్టుకుని సాధారణ వ్యక్తుల మాదిరిగా వెళ్లి ఆ గ్రామాల్లో నిఘా పెట్టి ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నారు.



శిక్షణలో పాల్గొన్న సుధీర్‌రెడ్డి

పేస్ కళాశాలలో శిక్షణ

ప్రజాశక్తి - టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో బిటెక్ మూడో సంవత్సరం విద్యార్థిని, విద్యా ర్థులకు ఏప్రిల్ 7నుండి 12వరకు స్కిల్ కోర్సు శిక్షణ నిర్వహించారు. మంగళగిరి సెన్సెస్ సెమీ కండక్టర్ ఇట్స్ సొల్యూషన్ సిఇఒ సుధీర్‌రెడ్డి, పి తేజేశ్వరరావు, ఎస్ సాయి బాను, ఎన్ మోహన్ రమణ శిక్షణ ఇచ్చారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విఎల్ఎస్ఐ డిజైన్ వెరిఫికేషన్ ద్వారా మెరుగైన ఉత్పత్తి, పనితీరు పొందవచ్చని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ జివి కె మూర్తి, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజ నేయులు, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం అప్పారావు పాల్గొన్నారు.



వృద్ధులకు అన్నదానం చేస్తున్న దాతలు

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

టిడిపి నాయకులు పవిడి రమేష్ జన్మదినం సంద ర్భంగా స్థానిక కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయి బాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు శుక్రవారం అన్నదానం చేశారు. పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పుట్ట నరసింహారావు, బెలకొండవారిపాలెం గుర్రం బాలకృష్ణ పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి పూలే..


పలు చోట్ల నివాళులర్పించిన ప్రముఖులు

ప్రజాశక్తి-బల్లికురవ

సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు పూలే కషిచేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకర్ జైన్, చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లీనీడి గోవిందరావు, తహశీల్దారు రవి నాయక్, ఎంపిడిఒ కుసుమకుమారి, గొట్టిపాటి లక్ష్మయ్య, డిప్యూటీ తహశీల్దారు ప్రహర్ష రవికుమార్, ఎఒ కుమారి, ఎంఇఒలు వస్త్రం నాయక్, రమేష్ బాబు, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ సరళ కుమారి, సిఐ వెంకట్రావు, ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం వల్లాపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన షేక్ ఖాసీంవలి నివాసానికి వెళ్లి ఆచన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవలే అనారోగ్యంతో మరణించిన గొట్టిపాటి అంజయ్య సతీమణి అన్నపూర్ణ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తరెడ్డిపాలెం మాజీ సర్పంచి సంగు యోగిరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని యోగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు .



బల్లికువరలో నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్



చీరాలలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

బాపట్ల : భావి తరాలకు భవిష్యత్ బాట చూపే దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో పూలే జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ 198 యేళ్ళ క్రితమే అంటరాని తనానికి వ్యతిరేకంగా నిమ్న వర్గాల్లో విద్యా ఆవశ్యకతను, మహిళా ఉద్ధరణ వితంతువుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆదర్శమూర్తి పూలే అని తెలిపారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. సామాజిక విప్లవకారుడు సంఘసంస్కర్త తత్వవేత్త పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్. మంజుదర్ , పి.కొండయ్య, శరత్ , నూతలపాటి కోటేశ్వరరావు ,సుభాషిణి , గట్టా సుబ్బారావు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే కు భారతరత్న ప్రకటించాలని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు కోరారు. స్థానిక జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ బాపట్ల అధ్యక్షుడు అబ్దుల్ రహీం జానీ, విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ , బాజీ వలి, అబ్దుల్ కరీం, వేము విల్సన్, మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, కాండ్రు శరత్ కుమార్, సాంబయ్య,బి.సూరిబాబు యాదవ్, బసవయ్య ,ఎల్ఐసి ప్రసాద్ రావు, గండికోట వెంకట్రావు, ఎం .మరియ బాబు తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తహశీల్దారు రవికుమార్ మాట్లాడుతూ పూలే తన జీవితం కాలంలో సమాజంలోని అనేక సామాజిక రుగ్మతలు రూపుమాపేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా స్త్రీలను విద్యా వంతులను చేసేందుకు నిరంతరం పాటుపడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒశేషుబాబు, గంగాధర్, సురేష్,సుధా జ్యోతి, జాన్సీ, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఎపి ఎస్‌సి,ఎస్‌టి, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ పూలే సమాజంలోని అంటరానితనం, కుల వివక్ష, వితంతు వివాహాలు, సతీసహగమనం, లింగ వివక్ష లాంటి అనేక సమాజ రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడినట్లు తెలిపారు.తన సతీమణి సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించినట్లు తెలిపారు. ఆమె ద్వారా అనేకమంది స్త్రీలకు విద్యనందించినట్లు తెలిపారు. అనాథ బ్రాహ్మణ బిడ్డను దత్తత తీసుకొని డాక్టర్ చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని తెలిపారు.అంటరాని వారికోసం తన ఇంటిలోనే భావిని తవ్వించి తాగునీరు అందించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి అభివద్ధి కమిటీ అధ్యక్షుడుమన్నం త్రిమూర్తులు, విశ్రాంత ఆర్‌జెడి ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, విశ్రాంతబ్యాంకు మేనేజర్ తాళ్లూరి బాబురావు, విశాంత్ర ఆర్‌టిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పసుమర్తి చిన్న కోటయ్య, పాదయాత్ర రోశయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్కా కాంతారావు, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, బిఎస్‌పి అద్దంకి నియోజకవర్గ కన్వీనర్ మందా జోసెఫ్, కొమ్మలపాటి బుజ్జిబాబు, బండారు చంటిబాబు, మంచు హనుమంతరావు, జ్యోతి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి మహాత్మ పూలే డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మ పూలే డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ అంకం కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమాజానికి పూలే అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లాడి ఆంజనేయులు, ముంతా గురవయ్య, బండారు ఆనందరావు, దాసరి నరసయ్య, రోశయ్య, నాగరాజు, ఆనంద్, నల్లగుండ్ల శ్రీనివాసరావు, మల్లెల హనుమంతరావు, కోటి తదితరులు పాల్గొన్నారు



నివాళులర్పిస్తున్న చీరాల ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

చీరాల : అంటరానితనాన్ని రూపుమాపడం, బాలికల విద్య,స్త్రీల హక్కుల కోసం తన జీవితాంత పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్. బాబూరావు తెలిపారు. పూలే జయంతి సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని పూలే విగ్రహానికి సిపిఎం నాయకుడు ఎం వసంత రావు, కె పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగం జయరాజు, చేతి వృత్తి దారుల సంఘం నాయకులు పి.కొండయ్య, జి.నాగేశ్వరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడటమే మహాత్మా జ్యోతిబాపూలేకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.

మహిళలకు విద్యకోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య అన్నారు. పూలే జయంతి సూళ్లూరుపేటలోని గోకుల్ కష్ణ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కలిసి పూలే చిత్రపటానికి పుష్ప మాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివారావు ఆధ్వర్యంలో స్థానిక గడియారం స్థంభం సెంటర్ లో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గవిని శ్రీనివాసరావు, చీరాల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు సాధు రాఘవ ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైసిపి పట్టణ అధ్యక్షులు యాతం మేరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె : సామాజిక అసమానతలుపై పోరాడిన అగ్రగణ్యుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సిపిఎం,ప్రజసంఘాలు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణకార్యదర్శి సిహెచ్.మణిలాల్,సిపిఎం రేపల్లె పట్టణ కమిటీ సభ్యులు వై.కిషోర్ మాట్లాడుతూ అణచివేయబడిన నిమ్నజాతి వర్గాల, జాతుల కోసం నిరంతరం వారి అసమానతలు పోగొట్టాలని కషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాలు నేతలు వెవి.లక్ష్మణరావు, వై.కిషోర్,కె.ఆశీర్వాదం,జి.దానియేలు, వై.నవీన్ తదితరులు పాల్గొన్నారు.


సంతమాగులూరు : శాస్త్ర, సాంకేతిక రంగాలలో దేశం అభివృద్ధి చెందుతున్నా గ్రామాలలో కుల వివక్ష రూపం మారలేదని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని కామేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎవి)లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి, బీసీ మైనార్టీస్ ఐక్యవేదిక అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత కూడా కుల వివక్ష కొనసాగడానికి అగ్రవర్ణాల ఆధిపత్యం నడిచే పాలకవర్గ ప్రభుత్వాలే కారణమన్నారు. అంటరానితనాన్ని సమాజంలో రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే పాటుపడినట్లు తెలిపారు. అనంతరం ఐక్యవేదిక తరపున 40 మంది విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ ఇంప్రో చేయడానికి విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 దినేష్ కుమార్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. ద్రాక్షావలి, ఉపాధ్యాయుడు నాగరాజు, ఐక్యవేదిక సభ్యులు బంగారు చంటిబాబు, మందా జోసఫ్, కొమ్మాలపాటి బుజ్జి బాబు,కొండలు, కష్ణారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రేపల్లెలో నివాళులర్పిస్తున్న నాయకులు

వేమూరు : స్త్రీ శక్తిని వెలికి తీసిన మహోతన్న వ్యక్తి జ్యోతిరావు పూలే అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వైసీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మేదరమెట్ల : స్థానిక శాఖ గ్రంథాయలంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు, విద్యార్థులు, వరగాని రమేష్, అట్లూరి రవి పాల్గొన్నారు.



బాపట్లలో నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, తదితరులు



అద్దంకిలో నివాళులర్పిస్తున్న నాయకులు



పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి

విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యం

ఎంపీ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యతోనే మహిళలు అభివద్ధి సాధిస్తారని గుర్తించిన గొప్ప మహనీయులు పూలే అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక బాపట్లలోని పూలే విగ్రహం వద్ద జరిగింది. పూలే విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా అధికారులు పలువురు పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ మహిళలకు విద్య అందించడానికి తమ సంపాదన మొత్తాన్ని సమాజం కోసం ఖర్చు చేసిన గొప్ప మహనీయులు పూలే అని వివరించారు. కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, ఆర్డీవో పి గ్లోరియా పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచీ పారిశ్రామికవేత్తలు రావాలి..

ప్రతి ఇంటి నుంచీ పారిశ్రామికవేత్తలు రావాలనే సీఎం కలలు సాకారం అవుతున్నాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం జరిగింది. ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పలువురు పుష్ప మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత వేడుకల ప్రారంభ సూచికగా పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, బుడా చైర్మన్‌లు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. వేడుకలలో భాగంగా రూ.10.25 కోట్లు విలువ చేసే 412 యూనిట్లను ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ జె వెంకట మురళి, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి శివలీల, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి, బిసి నాయకులు శంకరరావు, జయప్రకాష్ నారాయణ, వీరరాఘవయ్య, జి శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బర్లీ పొగాకు కొనుగోలులో తాత్సారం వద్దు

నల్లమడ రైతుసంఘం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈ సంవత్సరం బర్లీ పొగాకు, ప్రత్యేకించి నల్ల బర్లీ, బాపట్ల జిల్లా పరిధిలో, సరిహద్దు ప్రాంతాలలో ఎక్కువగా వేశారు. దాన్ని సాకుగా తీసుకుని దళారీ వ్యాపారులు , కంపెనీలు అతి తక్కువ ధరకు కొందామని వేచి చూస్తున్నారు. నిరుడు అడుగు ఆకులు క్వింటా రూ.10 వేలకు కొంటే, ఈ ఏడు రూ.3 వేల నుంచి రూ.4 వేల మధ్యే కొద్దిగా కొంటున్నారు. కంపెనీలు తక్షణమే నిరుటి ధరలకే కొనుగోలు ప్రారంభించేలా చేయాలన్న రైతుల ఆందోళనకు స్పందించి బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టరు ప్రఖర్ జైన్ రైతులు, కంపెనీల ప్రతినిధులతో మార్చి 23న సమావేశం ఏర్పాటు చేశారు. కంపెనీల ప్రతినిధులు త్వరలో సమావేశమయి పొగాకు కొనుగోలు తేదీని ప్రకటిస్తామని మాటిచ్చారు. జిల్లా కలెక్టరు వీలయినంత త్వరగా ప్రారంభించమని చెప్పారు. కనీసం ఏప్రిల్ 15కైనా ప్రారంభిస్తారనే అవగాహన వచ్చింది. ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్ర బాబు జిల్లాలోని పర్చూరు నియోజక వర్గ పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఆఫీసు (సి.యమ్.వో) మూడు రోజులలో కంపెనీలతో మాట్లాడి, వెంటనే కొనుగోలు ప్రారంభించేలా చేస్తామన్నారు. అయితే ఇంతవరకు ఎటువంటి ప్రకటనా రాలేదు, కొనుగోలు ప్రారంభించలేదు. మధ్య దళారీలు రోజురోజుకి కొనుగోలు ధర తగ్గిస్తున్నారు. కంపెనీలు, దళారులు రైతులని వీలైనంత ఎక్కువగా దోచుకునే పనిలో వున్నారు. ప్రభుత్వం కలుగజేసుకుని నిరుటి ధరలకు వెంటనే కొనుగోలు ప్రారంభించక పోతే, రైతులు రోడ్డెక్కడం మినహా గత్యంతరం లేదు. త్వరలోనే ప్రత్యక్ష ఆందోళనలు మొదలుపెట్టడం మినహా ప్రత్యామ్నాయం లేదు. తక్షణమే నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు జరపాలని నల్లమడ రైతు సంఘం నేతలు కొల్లా రాజ మోహన్,విజయ కుమార్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

వాడరేవుకు వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల వాడరేవు ఐటిసి గెస్ట్‌హౌస్‌కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం విచ్చేశారు. ఆయనను కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్‌డూడీ, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని

ముస్లిముల శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-బాపట్ల

వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బాపట్ల అంజుమన్ ఏ ఇస్లామియా ఆధ్వర్యంలో ముస్లిములు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలోని పలు మసీదుల నుంచి వేలాది మంది ముస్లిం సోదరులు, మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, లౌకికవాదులు పాల్గొ న్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంజు మన్ ఇస్లామియా మసీదు నుండి బయలు దేరిన ర్యాలీ చీలు రోడ్డు పాత బస్టాండు అంబే ద్కర్ సర్కిల్ ద్వారా తహశీల్దార్ కార్యాలయం వరకు వేలాది మందితో జరిగింది. జాతీయ జెండాలు, ప్లకార్డులు, ఫ్లెక్సీలతో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి.. తమ నిరసన తెలిపారు. ర్యాలీని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్మాద చర్యలు పెరిగాయని,



తహశీల్దార్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

అవి ముస్లిం, క్రిస్టియన్, ఇతర మతస్తులను గాయపరుస్తున్నాయని, అందువల్ల లౌకికవాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టడానికి ఇతర మతాల వారిని వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చి వివాదాలు చేసే కుట్రలో భాగమైన ఈ సవరణను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముస్లిములు, క్రైస్తవుల హక్కులకు భంగం కలిగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ దురాగతాలపై సమిష్టిగా పోరాడి వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి గొర్ల శ్రీనివాసరావు, బాపట్ల అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ మాట్లాడారు. అనంతరం అంజుమన్ కమిటీ అధ్యక్షుడు రహీమ్ జానీ, కార్యదర్శి అబ్దుల్ కరీం, కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తహశీల్దార్ షేక్ సలీమాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఖాలీలుల్లాఖాన్, జబీబుల్లా, సిపిఎం నాయకులు కె.శరత్, బి.కొండయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజారావు, వైసీపీ బాపట్ల జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు చల్లా రామయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్లో మానవహారం

కౌలు రైతులకు

చట్టబద్ధత కల్పించి ఆదుకోవాలి

ఎపి కౌలురైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరపై 'బోనస్' ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం డిమాండ్ చేసింది. కౌలు రైతులకు చట్టబద్ధత కల్పించి.. ఆదుకోవాలని కోరింది. శుక్రవారం నాడు ఒంగోలు సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు మాట్లాడారు. ఈ ఏడాది వాణిజ్య పంటల దిగుబడులపై గిట్టుబాటు ధర లభించిన పరిస్థితి నెలకొందని, రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు బహిరంగ మార్కెట్ కంటే 'తక్కువగా 'మద్దతు ధరలు ప్రకటించటం సిగ్గుచేటన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలలో మిర్చి సాగు కాగా 60 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, గత సంవత్సరం క్వింటా రూ.20 వేల నుంచి రూ.24 వేల ధర



మాట్లాడుతున్న రాధాకృష్ణ

లభించగా, ఈ ఏడాది కేవలం రూ.10 వేల నుంచి రూ.12 వేల ధర లభించడం వల్ల మిర్చి రైతు నష్టపోవాల్సి వస్తుందన్నారు. బహిరంగ మార్కెట్లో క్వింటా రూ.12 వేలు కొనుగోలు చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.11,780 'మద్దతు ధర' ప్రకటించటం పట్ల అక్షేపణ వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ వస్తున్నా 'పంటల బీమా' అమలుచేయకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఏడాది పొగాకు రైతు తీవ్రంగా నష్టపోయేపరిస్థితి వచ్చిందని, నల్లబర్లీ గత ఏడాది క్వింటా రూ.18 వేలుండగా ఈ ఏడాది రూ.3 వేలకే కొనుగోలు చేపట్టడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. నల్ల బర్లీకి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఉత్తరాంధ్రలో 'కోకో సాగు' ను ప్రోత్సహించిన కంపెనీలు కొనుగోలు పట్ల ఆసక్తి చూపడం లేదని, 'ఊర గాయ' పెట్టుకోమని రైతులను కంపెనీలు ఎగతాళి చేస్తున్నాయని విమర్శించారు. పసుపు ధర కూడా పతనమైందన్నారు, మొక్కజొన్న, వరికి గిట్టుబాటు ధర లభించని పరిస్థితి ఏర్పడిందన్నారు. డెల్టా ప్రాంతంలో మినుము రేటు దిగజారినట్లు చెప్పారు. గిట్టుబాటు ధరల కోసం కోకో రైతులు 15న, పొగాకు, మిర్చి రైతులు 16న గుంటూరులో ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ కౌలు రైతులందరికీ బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

బడుగుల అభ్యున్నతికి పూలే కృషి

రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా అనేక కార్యక్రమలను అమలు చేస్తున్నాయని ఆయన వివరించారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే 199 వ జయంతి సందర్భంగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి మంత్రి డాక్టర్ డిబివి స్వామి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఒంగోలు ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలు, కాపు లబ్దిదారులకు మెగా రుణ మేళా, యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ బలహీన వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పదకాలు, రుణాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవనోపాది పొందాలని లబ్దిదారులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలేను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సమాజ అభివద్ధి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరాన్ని పూలే ఆనాడే గుర్తించారని తెలిపారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఒంగోలులో బిసి భవనం నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ గాంధీజీతోనే 'మహాత్మా' అని పిలిపించుకున్న గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. బిసి సంఘ నాయకులు చిరంజీవి, ఇతర లబ్దిదారులు మాట్లాడారు. స్వయం ఉపాధి కోసం 671 మందికి రూ.16.77 కోట్ల విలువైన రుణాల మెగా చెక్కును కార్యక్రమంలో మంత్రులు అందించారు. లబ్దిదారులకు రుణ మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. అనంతరం జీవనోపాధికి అవసరమైన ట్రాక్టర్లు, కుట్టు మిషన్లు, ఇతర యూనిట్లు పొందిన లబ్దిదారులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు, ఇతర అతిధులు వీక్షించారు. కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం రమేష్, నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ రమేష్, గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ రామచంద్రరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.